
మల్కాజిగిరి: వరంగల్‌లో జరిగే రజతోత్సవ సభకు ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్, శ్రేణులతో కలిసి బయలుదేరుతున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి


మేడ్చల్ : శామీర్‌పేట మండలంలోని అలియాబాద్ నుంచి కార్యకర్తలతో కలిసి కార్ల ర్యాలీతో వరంగల్ సభకు వెళ్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి


కాప్రా:ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, అనంతరం వరంగల్‌సభకు తరలిన నేతలు

# జెండాపట్టి..దండులా కదిలి

- వరంగల్ సభకు తరలిన ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు
- పలు చోట్ల పార్టీ జెండాలు ఆవిష్కరణ
- పలు చోట్ల నేతల,కార్యకర్తల ర్యాలీలు

**జోన్‌బృందం:** బీఆర్‌ఎస్ నేతలు నినాదాలతో గర్జించారు. జై తెలంగాణ, జైజై తెలంగాణ, జై కేసీఆర్ అంటూ చేసిన నినాదాలు మిన్నంటాయి. ప్రతి నేత, కార్యకర్తలతో తొణికిసలాడిన ఉత్సాహం. రజతోత్సవ సభకు ఎప్పుడు వెళ్దామా, జననేతను ఎప్పుడు చూద్దామా, ఏం చెప్పుతాడో విందామా అన్న ఆరాటం శ్రేణుల్లో కన్పించింది. ఉప్పల్, మేడ్చల్,మల్కాజిగిరి నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డిల ఆధ్వర్యంలో వారివారి నియోజకవర్గాల పరిధిల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి వారికి సమకూర్చిన వాహనాల్లో వరంగల్‌లో నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ పార్టీ రజతోత్సవ సభకు శ్రేణులతో ర్యాలీగా వాహనాల్లో బయల్దేరి వెళ్లారు.తమ గ్రామాలు, తమ వార్డులు, డివిజన్‌లలో బీఆర్‌ఎస్ పతాకాలను ఆయా డివిజన్ కార్పొరేటర్లు డివిజన్ల అధ్యక్షులు, మండల పార్టీల అధ్యక్షులు పార్టీ జెండాలను ఆవిష్కరించి ఎల్కతుర్తి బాటపట్టారు.


ఘట్‌కేసర్‌లో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్


పీర్జాదిగూడలోని పార్టీ కార్యాలయ ఆవరణలో పార్టీ జెండాను ఆవిష్కరించిన సభకు వెళ్తున్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి,కార్పొరేటర్లు, నాయకులు


ఘట్‌కేసర్ పట్టణంలో కారు ఆపి బీఆర్‌ఎస్ నాయకులతో మాట్లాడుతున్న వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్


ఘట్‌కేసర్: ఎన్ఎఫ్‌సీనగర్‌లో జెండావిష్కరణ చేస్తున్న మాజీ కౌన్సిలర్ రమాదేవి


మేడ్చల్ : నాగారం మున్సిపాలిటీ రాంపల్లి నుంచి తరలివెళ్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


జవహర్‌నగర్: మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డితో కలిసి సభకు వెళ్లిన మాజీ మేయర్ మేకల కావ్య, శ్రేణులు


జవహర్‌నగర్: బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరించిన మాజీ మేయర్ మేకల,పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్


పోచారం: అన్నోజిగూడలో బీఆర్‌ఎస్ అధ్యక్షుడు మందాడి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ చేస్తున్న శ్రేణులు


మల్లాపూర్: మల్లాపూర్ ఎలిఫెంట్ చౌరస్తా నుంచి బయలుదేరుతున్న కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి,శ్రేణులు


చర్లపల్లి: బీఆర్‌ఎస్ నేత నేమూరి మహేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో చక్రీపురంలో పార్టీ జెండాను ఆవిష్కరించి తరలివెళుతున్న శ్రేణులు


మల్లాపూర్: మీర్‌పేట్ డివిజన్లో పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ ప్రభుదాస్,మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ అధ్యక్షుడు ప్రవీణ్,శ్రేణులు


మేడ్చల్ : రజతోత్సవ సభకు వెళ్లే ముందు మేడ్చల్‌కు చేరుకున్న బీఆర్‌ఎస్ నేతలు


మేడ్చల్ : అలియాబాద్ చౌరస్తా నుంచి ర్యాలీ ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి


కీసర: దమ్మాయిగూడ మున్సిపాల్టీ నుంచి సభకు వెళ్తున్న శ్రేణులు


ఉప్పల్‌లో జెండా ఆవిష్కరణలో పాల్గొన్న ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, పార్లమెంట్ ఇన్‌చార్జి రాగిడి లక్ష్మారెడ్డి


కాప్రా: ఆర్టీసీ బస్సులో వరంగల్‌కు బయలుదేరి వెళ్తున్న కాప్రా బీఆర్‌ఎస్ నేతలు,


ఉప్పల్: సభకు వెళ్తున్న నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్, శ్రేణులు


మేడ్చల్ : ఎల్కతుర్తికి వెళ్తూ కొమురవెల్లి మల్లన్న దర్శించుకున్న గౌడవెల్లి బీఆర్‌ఎస్ నేతలు


ఘట్‌కేసర్: రజతోత్సవ సభకు వెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


మేడ్చల్ : నాగారంలో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


ఉప్పల్: చిలుకానగర్‌లో జెండావిష్కరణ చేస్తున్న కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్


మేడ్చల్ : బీఆర్‌ఎస్ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు భాస్కర్ యాదవ్


చర్లపల్లి: బీఆర్‌ఎస్ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి కనకరాజుగౌడ్ ఆధ్వర్యంలో సభకు వెళ్తున్న శ్రేణులు


కీసర: చీర్యాల్‌లో పార్టీ జెండాను ఆవిష్కరించిన నేతలు


కాప్రా నుంచి వరంగల్ సభకు వెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు


కీసర నుంచి సభకు వెళ్తున్న శ్రేణులు


మేడ్చల్ : తూంకుంటలో బీఆర్‌ఎస్ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి


బోడుప్పల్‌లో పార్టీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ అధ్యక్షుడు మంద సంజీవరెడ్డి


కీసరలోని అమరవీరుల స్తూపం వద్ద నివాళులర్పించి సభకు వెళ్తున్న బీఆర్‌ఎస్ శ్రేణులు

## మహిళ మెడలోంచి బంగారు గొలుసు చోరీ

**కీసర, ఏప్రిల్ 27:** మహిళ మెడలోంచి బంగారు గొలుసు చోరీ జరిగిన ఘటన కీసర పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ శ్రీనివాస్ కథనం ప్రకారం.. దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని యాద్గార్‌పల్లి నుంచి కీసర వైపు రోడ్డుపై నుడుచుకుంటూ వస్తున్న చింత పద్మను గుర్తు తెలియని వ్యక్తులు ఆమె మెడలోంచి 4 తులాల పుస్తెలతాడును ఎత్తుకెళ్లారు. ఈ విషయాన్ని ఆమె స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## ఇద్దరి రిమాండ్

**ఘట్‌కేసర్, ఏప్రిల్ 27:** ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్ తరలించిన ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. ఇన్‌స్పెక్టర్ పరశురాం కథనం ప్రకారం...దమ్మాయిగూడ మున్సిపాలిటీ న్యూ భవానీనగర్‌కు చెందిన కొమ్మరాజుల రాజు,సాయిలు కాంట్రాక్టర్‌గా పనిచేస్తాడు. అతనికి వరంగల్‌కు చెందిన బాలు సింగ్, రఫిక్ నాయక్ అనే ఇద్దరు ఫోన్ చేసి వారి ప్లాట్‌కు సంబంధించిన డాక్యుమెంట్‌ను రూ. 2 లక్షలకు కుదువ పెట్టామని అవి విడిపించుటకు డబ్బులు ఇస్తే వెంటనే రూ. 50 వేల నగదు అదనంగా ఇచ్చి డాక్యుమెంట్ కూడా ఇస్తామని నమ్మబలికారు. దీంతో అత్యాశకు గురైన రాజు సాయిలు రూ.2 లక్షలు తీసుకొని ఘట్‌కేసర్ బైపాస్ రోడ్డు వద్దకు వచ్చారు. అక్కడికి చేరుకున్న బాలు సింగ్, రఫిక్ నాయక్ ముగ్గురు కలిసి ఘట్ కేసర్ ప్రభుత్వ దవాఖానకు చేరుకున్నారు. రాజు సాయిలు తీసుకువచ్చిన రూ.2 లక్షలు తీసుకొని డాక్యుమెంట్ పత్రం తీసుకొస్తామని చెప్పి అక్కడి నుంచి వెళ్ళిపోయారు. కానీ వారు ఎంతకీ తిరిగి రాలేదు. వారి సెల్‌ఫోన్ నంబర్లు స్విచ్ ఆఫ్ వచ్చింది. దీంతో మోసపోయానని గుర్తించిన రాజుసాయిలు ఘట్‌కేసర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు పరారీలో ఉన్న బాలు సింగ్, రఫిక్ నాయక్‌లను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఉచిత వైద్య శిబిరాలకు స్పందన

**చర్లపల్లి, ఏప్రిల్ 27:** చర్లపల్లి డివిజన్ చక్రీపురంలోని శ్రీ చక్రీ విద్యానికేతన్ స్కూల్‌లో జిల్లా కాప్రా, మల్కాజిగిరి మండలం జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ ఆదివారం ప్రారంభించారు. అనంతరం రోగులకు మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు దీప్తి, దేవీక, విద్యాసాగర్, జయరాజు, సంగీత, ఉచిత వైద్య శిబిరం అర్గనైజర్ కరుణాకర్‌రెడ్డి, జనవిజ్ఞాన వేదిక ప్రతినిధులు పిట్టల నాగరాజు, ప్రభాకర్, రమణ, శ్రవణ్‌కుమార్, ఎంఎల్.చౌదరి, నాగేశ్వర్‌రావు, సోమయ్యచారి తదితరులు పాల్గొన్నారు.

**మేడ్చల్‌రూరల్:** గుండ్లపోచంపల్లి మున్సిపల్ పరిధిలోని కండ్లకోయ గ్రామ శివారులోని సాయి గీత ఆశ్రమంలో ఆదివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నగరంలోని యశోద ఆసుపత్రి వైద్యుల సహకారంతో నిర్వహించిన ఈ శిబిరంలో రోగులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి గీతాఆశ్రమం ఆధ్వర్యంలో ఉచితంగా మందులు, కంటి అద్దాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వెంకటరావు, ఎం. భాను ప్రకాష్, ఆశ్రమ ప్రతినిధి శ్రీనివాస్, సిబ్బంది పాల్గొన్నారు.


సాయి గీతాశ్రమంలో రోగులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

## ఘనంగా చీర్యాల్ బ్రహ్మోత్సవాలు

**కీసర:** చీర్యాల్ లక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గర్భాలయంలో స్వామివారికి మహాకుంభాభిషేకాన్ని శనివారం యాదాద్రి ప్రధాన అర్చకులు నర్సింహాచార్యులు నిర్వహించారు. ఆలయంలో పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.



## పూర్వవిద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**శామీర్‌పేట, ఏప్రిల్ 27 :** మండలంలోని బ్రిందా కన్వెన్షన్ హాల్ వేదికగా ఆలియాబాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల టెన్త్1984-85 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపైకి వచ్చారు. ఆ నాటి మధుర స్మృతులను అనుబంధాలను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మహ్మద్ అఫ్జల్‌ఖాన్, బాల్ శెట్టి, మసూన లక్ష్మీనారాయణ, ఎల్లయ్య, బలరాం, వీరారెడ్డి, నాగరాజు, దిలీప్‌కుమార్, నర్సింగ్‌రావు, ప్రద్యుమ్నా రెడ్డి, కట్ట బాలకృష్ణ , శ్రీనివాస్, రమాదేవి, పర్వీన్, శోభారాణి , మహేష్, రమేష్, నర్సింహా రెడ్డి, టి నారాయణ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

**మేడ్చల్:** కీసర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1995-1996 లో10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు ఆదివారం రాంపల్లి దాయర గ్రామంలో సమావేశం అయ్యారు.